ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక








# అంగరంగ వైభవంగా

# శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవం..!

## ..గురురాజాలో అట్టహాసంగా 24వ వార్షికోత్సవ వేడుకలు. ..

**గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ భవనాన్ని ప్రారంభించి -..వేడుకలను ప్రారంభించినమంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**ఘనంగా సాగిన గురురాజా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు. -..క్రికెట్ నెట్ పోటీలను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.**

**విజయవాడ వరదల సమయంలో గురు రాఘవేంద్ర విద్యాసంస్థలు అందించిన ప్రోత్సాహం అభినందనీయం మంత్రి ఎన్ఎండి ఫరూక్.**









**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మార్చి 01:**

నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 24వ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నంద్యాల జిల్లా గోస్పాడు మండలం బాబానగర్ గ్రామంలోని గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా విశిష్ట అతిరథ మహారథుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ వార్షికోత్సవానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథులుగా హాజరవ్వగా శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, ఐఎంఈ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి మౌలాలి రెడ్డి విచ్చేశారు. అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి 24వ వార్షికోత్సవ వార్షిక సంచికను ఆవిష్కరించారు. రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ..

విద్యార్థుల ఉన్నత శిఖరాలను చేర్చేలా బోధన సాగిస్తున్న గురురాజా పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక రంగాల్లో శిక్షణ అందిస్తూ వారిలోని నైపుణ్యానికి మెరుగులు దిద్దుతున్నారని తెలిపారు. విద్యార్థుల ఉన్నతిని దృష్టిలో పెట్టుకుని మారుతున్న అంశాలను పరిగణలోనికి తీసుకుని బోధన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా శ్రీ గురు రాజ పాఠశాల నిలుస్తుందని తెలిపారు. నూతన విద్యా ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా గురురాజా ఇంటర్నేషనల్ పాఠశాలను ప్రారంభిస్తున్నారని, ఇది మంచి శుభ పరిణామం అని చెప్పారు. ప్రణాళిక బద్ధంగా బోధన సాగిస్తూ విద్యార్థుల ఉన్నతికి యాజమాన్యం పాటుపడాలని సూచించారు. గురు రాజా ఇంటర్నేషనల్ పాఠశాలను నూతనంగా ప్రారంభిస్తున్న సందర్భంగా యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విజయవాడలో సంబంధించిన వరదల సమయంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థలు ప్రభుత్వానికి చేయూతగా నిలిచారని గుర్తు చేశారు. మైనార్టీ శాఖ తరపున విజయవాడలోని ముస్లిం సోదరులకు గురు రాఘవేంద్ర విద్యా సంస్థలు అందించిన వరద సహాయక కిట్లను తానే స్వయంగా పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. గురు రాఘవేంద్ర విద్యా సంస్థలకు తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని చెప్పారు. గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ను స్థాపించిన చైర్మన్ దస్తగిరి రెడ్డి జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారంటే ఆయన కృషి, శ్రమ, పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. ఈ సందర్భంగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరి రెడ్డి గారు మాట్లాడుతూ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ 2002 సంవత్సరంలో 120 మంది విద్యార్థులతో ప్రారంభమైన మా ప్రస్థానం నేడు 24వ వార్షికోత్సవ జరుపుకుంటున్నామంటే ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. తల్లిదండ్రుల పూర్వ విద్యార్థుల సహకారంతో నేడు వేలాదిమంది మంది విద్యార్థులకు విద్యా వనముగా విరాజిల్లుతున్నదని, ప్రతి విద్యార్థి అపురూపమే అనే భావనతో మారుతున్న మారే కాలానికి అనుగుణంగా ఆధునిక టెక్నాలజితో కూడిన విద్యా విధానాలతో ఒలంపియాడ్ ఐఐటి వంటి అంశాలు, ఎస్ఎస్సిలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవడమే మా నూతన విద్యా విధానాలకు తార్కాణమని చెప్పారు. గురు రాజా ఇంటర్నేషనల్ పాఠశాల ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. విద్యకు మరింత మెరుగులు దిద్ది ప్రతి విద్యార్థిని ప్రథమ స్థానం సాధించేలా విద్యాబోధన సాగించాలని సూచించారు. టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఆహారకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన సాగిస్తే మంచి విద్యావంతులుగా తయారవుతారని గుర్తు చేశారు. అలాంటి వాతావరణాన్ని కల్పిస్తూ గురు రాజ ఇంటర్నేషనల్ స్కూల్ను ప్రారంభించడం శుభపరిణామం అని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను బోధిస్తున్నారంటే అది గురురాజా పాఠశాలలోనే అని చెప్పారు. సరళమైన భాషలో విద్యను బోధిస్తూ ప్రతి అంశం విద్యార్థులకు అర్థమయ్యేలా విపులీకరించి విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేలా శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. అత్యుత్తమ విద్య ప్రమాణాలు పాటిస్తూ విద్యను అందిస్తున్న గురురాజా యాజమాన్యాన్ని అభినందించారు. డాక్టర్ జి. రామకృష్ణా రెడ్డి, డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ నంద్యాలలోనీ గురరాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల రాష్ట్రస్థాయిలోనే పేరు ప్రఖ్యాతులు పొందిందని చెప్పారు. ఎస్ఎస్సి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధిస్తూ అగ్రగామిగా నిలుస్తుందని గుర్తు చేశారు. తన తండ్రి పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి బాటలో నడుస్తూనే మంచి విద్యావేత్తగా ఎదిగి ఉత్తమ డైరెక్టర్ గా జాతీయ స్థాయి అవార్డును అందుకున్న పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డిని గుర్తు చేశారు. వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు, మోనో యాక్షన్, ఆటలు పాటలతో ఉల్లాసభరితంగా వేడుకలు ముగిశాయి. విద్యా సంస్థ డైరెక్టర్లు పి మౌలాలి రెడ్డి గారు, షేక్షావలి రెడ్డి గారు అతిధులకు పూలమాలతో జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.















